*పేరు పేరునా కృతజ్ఞతలు...ముందుగా*

* విద్యార్థుల్ని అసెంబ్లీలో ఒక భాగం చేయాలి అనే *ఆలోచన కలిగించిన మేధావులైన వారికి*..(సాధారణంగా పైకి కనబడరు)

* చదివేదానికన్నా,చెప్పేదానికన్నా, వినేదానికన్నా *చూసింది చాలాకాలం గుర్తుంటుంద* నే సదుద్దేశంతో ఆ ఆలోచనలని ఆజ్ఞలుగా మలచి అద్భుతంగా ఆచరింపచేస్తున్న గౌరవ ముఖ్యమంత్రివర్యులు *శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికి,*

* అద్భుతమైన సమన్వయాన్ని అందిస్తున్న డిప్యూటీ సీఎం గౌరవనీయులు *శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారికి,*

* విద్యావ్యవస్థని వినూత్న మార్పులకు లోనుచేస్తూ AI తో క్రోడికరించి వాటిని ఆచరిస్తూ, అనుసరిస్తూ, అందులో విద్యార్థులను భాగం చేస్తున్నందుకు మన విద్యాశాఖ మంత్రివర్యులు,గౌరవనీయులు,*మాన్య శ్రీ నారా లోకేష్ గారికి,*

* శాసనసభ నడిపిస్తూ సమయాన్ని చక్కగా పాటిస్తూ నిర్వహిస్తున్న అనుభవజ్ఞులైన గౌరవ స్పీకర్ *మాన్య శ్రీ చింతకాయల అయ్యన్న పాత్రుడు గారికి,*

* డిప్యూటీ స్పీకర్ *శ్రీ కె.రఘురామకృష్ణం రాజు* గారికి...(ఈ రోజు సభను నడిపింది వీరే)తిరుపతి లడ్డు కల్తీ వ్యవహారంపై లఘు చర్చ.

* మా ఉంగుటూరు నియోజకవర్గం శాసనసభ్యులు, మా కళాశాలకు అత్యంత ఆప్తులు,*శ్రీ పత్సమట్ల ధర్మరాజు గారికి* మమ్మల్ని చూడగానే ప్రేమతో నవ్వుతూ పలకరించారు.

* (ఉదయం మా రమేష్ గారు ఉన్నట్టుండి ఆయన కారు దిగగానే చెయ్ పైకి లేపి *నమస్తే సార్* అనంగానే నవ్వులోనే ప్రతి నమస్కారం పెట్టేసి లోపలికి వెళ్ళిపోయాడు.)

* గవర్నమెంట్ ఆజ్ఞల్ని తూ.చ తప్పకుండ అమలుపరచడంలో నవ నూత్న *జ్ఞాన గుప్తులు శ్రీ భరత్ గుప్తా ఐఏయస్* కళాశాల విద్యాశాఖ కమిషనర్ గారికి,AP CCE బృందం అంతటికీ!

* రాష్ట్రంలో ఇన్ని కాలేజీలున్నా ముందు వరసలో *మా కాలేజీకి ఇలాంటి గొప్ప అద్భుతమైన అవకాశాన్ని కల్పించినందుకు,* అలా మా కళాశాల పేరు ప్రఖ్యాతులు అద్భుతంగా బయటి ప్రపంచానికి ప్రొజెక్ట్ చేస్తూ,అభివృద్ధి పథంలో నడిపిస్తూ,అందరినీ కలుపుగోలుగా,ఆత్మీయంగా,ఒక అమ్మలా చూసుకునే సువిశాల సహృదయులు,*మా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి నిర్మల కుమారి గారికి*

* ఎల్లప్పుడూ సపోర్ట్ చేస్తూ అండగా నిలబడే మా కళాశాల *వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే స్వరూప రాణి గారికి*

* ఈ ప్రాసెస్ అంతటిని ఎప్పటికప్పుడు అఫిషల్ కరస్పాండెన్స్ చేసిన మా కళాశాల *IQAC కోఆర్డినేటర్ శ్రీ కె.వి గణేష్ కుమార్* గారికి!

* అసెంబ్లీ ఆవరణలోకి చేరుకోగానే మార్షల్స్ పరిగెత్తుకుంటూ వచ్చి ఎక్కడ నుంచి వచ్చారు ఏంటని మా వివరాలు అడిగిన తీరు, మమ్మల్ని మా పిల్లల్ని గైడ్ చేసిన పద్ధతి,ముందుండి ఒకరు వెనకుండి మరొకరు ప్రొటెక్టివ్ గా మమ్మల్ని తీసుకెళ్లి,గైడ్ చేస్తూ ,*విఐపి లాంజ్ లో* కూచోపెట్టి సమయానుకూలంగా వ్యవహరించి,మళ్లీ ఎక్కడ నుండి తీసుకెళ్లారో అక్కడే వదిలిపెట్టిన బృందం అంతటికి

* సురక్షితంగా తీసుకొని వెళ్లి తీసుకొని వచ్చిన *భాస్కర్ ట్రావెల్స్ బస్సు డ్రైవర్* క్లీనర్ లు ఇద్దరికీ మనస్ఫూర్తిగా అభినందనలు కృతజ్ఞతలు.

* సెక్రటేరియట్లో ఇదివరకే ఆఫీసర్లుగా పనిచేస్తూ,*మేము వస్తున్నామని చెప్పంగానే* అత్యంత ఆదరంగా ఆహ్వానించి, *మీకు ఏది అవసరమైన ఒక ఫోన్ చేయండి మేము చేస్తామని భరోసానిచ్చిన* మా ఆత్మీయ మిత్రులు *ఆనంద్ గారు, ప్రసాద్ గారు,వికాస్* గారికి ధన్యవాదాలు!

* టిఫిన్స్,భోజనాల విషయంలో మాకు తండ్రిలా సహాయం చేసిన శ్రీ *వలపర్ల ప్రకాష్* గారికి ఏమి చెప్పినా,ఎంత చెప్పినా తక్కువే!

* మా అధ్యాపక బృందం ఎవరి పని తీరు వారిదే. చైతన్య గారు,(అద్భుతమైన బాలన్స్డ టీచర్) రాణిదుర్గ గారు,(నింపాదిగా సహిస్తూ) రమేష్ గారు (ఉండాల్సినోడు.. సరదాగా),ఇంక నేను....(ఏదో ఒక మూలకు) ఎవరికి వారు ఎంతైనా తగ్గి పనిచేసేవారే *(మాకు మేం చెప్పకుంటే బాగోదు కదా)*

* ముందు రోజు *రాత్రి భోజనాలు సుబ్బరాజు గారు,వాళ్ళ అమ్మాయి, తమ్ముడు దేవా తీసుకొచ్చి *ప్రిన్సిపల్ గారితో భోజనం చేయడము* అనురాధ మేడం నేను..భోజనంతో పాటు వారు పంచిన ఆత్మీయ ప్రేమలు, ఎప్పటికీ మర్చిపోలేము.

* తిన్నామని చెప్పినా వదలకుండా కౌజు పిట్టల్ని, చికెన్ పకోడీ పెట్టి, *మేము తినకపోయినందుకు కొంచెం మోహంలో బాధపడినా*, చివరికి కాఫీ అయినా తాగినార్లే అని సంతోషపడ్డ రాణి దుర్గ మేడం గారికి! మేడం వాళ్ళ చిన్న కొడుకు సరే సరి.వాడొక చిచ్చరపిడుగు.

* *పిల్లల తల్లిదండ్రులకి ప్రత్యేక కృతజ్ఞతలు* చెప్పాలి ఎందుకంటే అర్ధరాత్రి పూట మూడు గంటలకు కాలేజీకి పిల్లల్ని తీసుకొచ్చి వదలడం మామూలు విషయం కాదు...

* చివరగా చెప్తున్నప్పటికీ  వీళ్ళు లేకపోతే ఈ ప్రోగ్రామే లేదు. *వాళ్లే మన విద్యా కుసుమాలు*

* *(Today I Really felt so Happy about our students)* *(చాలా చక్కగా చెప్పిన మాట విన్నారు.వినడమే కాదు మన పిల్లల్ని చూసి పోలవరం టీంలో కూడా మీరు ఉన్నారని ముందస్తుగానే మరో అవకాశాన్ని వీళ్ళు చూపిన డిసిప్లిన్ ద్వారా చేజిక్కించుకున్నందుకు తప్పనిసరిగా వీరి గుడ్నెస్ ని అభినందించి తీరవల్సిందే)*

* ఎప్పుడు వెన్నంటి ఉండి, ధైర్యంతో ప్రోత్సహించే,మా కళాశాల ప్రణాళిక మరియు అభివృద్ధి మండలి (CPDC) *సెక్రటరీ శ్రీ కెవివి సత్యనారాయణ రాజు గారికి*  సభ్యులైన ప్రతి ఒక్కరికి పేరు పేరునా...

* నాన్ టీచింగ్ స్టాఫ్ *దేవా అరుణ్* అలాగే సంధ్య....

* *సోషల్ వర్క్ మాస్టర్  డా. వెంకట్రావు గారికి!* తాను రాకపోయినా గాని తెల్లవారుజామున 3 గంటలకు వచ్చేసిన వారి ఆసక్తికి

* *పిడి జె వెంకటేష్ గారికి* సమయానుకూలంగా స్పందిస్తూ చక్కగా సపోర్ట్ చేస్తున్నందుకు

* పాస్ వచ్చుంటే నేను కూడా పోయి ఉంటాను కదా అని రాలేకపోయినందుకు బాధపడిన *ఎ శాంతి మేడం* గారికి కూడా

* పత్రికా విలేకరులకి *ఎక్కడ నుండి వార్త రాసినా వెంటనే వేసేస్తారు*. వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటూ....

* ఇంకెవరికైనా మర్చిపోయుంటే వారికీ కూడా మరొకసారి  కృతజ్ఞతలు తెలుపుకుంటూ.....

* నెమ్మదిగా నింపాదిగా సంతోషంగా సరదాగా ఉల్లాసంగా ఉత్సాహంగా కొనసాగిన ఈ సందర్శన యాత్ర కొన్ని మాటల్లో చెప్పలేని అనుభూతుల్ని మిగిల్చేసింది.

* ఒకరోజు సీఎం లాగా ఒకరోజు అసెంబ్లీలో విఐపి లాంజ్ లో కూర్చోబెట్టిన *ఈ అసెంబ్లీ సందర్శన ప్రోగ్రాం* అంతటికి.....కైమోడ్పులు💐.

*సంతోషం పెల్లుబుకిన సమయంలో రాసిన ఈ నాలుగు మాటలతో*

ఇట్లు

మీ

*డా.జీవిఆర్*